
వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 20 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-



# యాదగిరిగుట్ట
## చరిత్ర

**శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలంలో ఎత్తయిన గుట్టపై ఉన్న ఆలయం. ఇది తెలంగాణలోని ముఖ్య ఆలయాలలో ఒకటి.**

యాదగిరిగుట్ట ఒక ప్రత్యేకమైన మరియు ఆహ్లాదకరమైన ప్రదేశము, ఇది అన్ని ఋతువులలో సమ వాతావరణాన్ని కలిగి ఉంటుంది. ఈ ప్రదేశం ప్రతిరోజూ సగటున ఐదు వేల నుంచి ఎనిమిది వేల మంది యాత్రికులు తమ పూజలు, కళ్యాణలు , అభిషేకాలు మొదలైన వాటి కోసం భారీగా వెళుతుంటారు. వారాంతాలు, సెలవులు మరియు పండుగలలో జనసంఖ్య గణనీయంగా పెరుగుతోంది.

త్రేతాయుగం లోని పురాణాల ప్రకారం, యాదర్శి అనే మహర్షి ఉండేవారు , అతను గొప్ప ఋషి గల శ్రీ ఋష్యశృంగ మహర్షి మరియు శాంత దేవిల కుమారుడు. అతను శ్రీ ఆంజనేయ స్వామివారి కటాక్షంతో గుహ లోపల తపస్సు చేశాడు.తన భక్తితో సంతోషించిన శ్రీ నరసింహ స్వామి అతని ముందు ప్రత్యక్షమయ్యాడు. స్వామివారు తనని తాను ఐదు వేర్వేరు రూపాల్లో శ్రీ జ్వాలా నరసింహ, శ్రీ గండభేరుండ , శ్రీ యోగానంద, శ్రీ ఉగ్ర మరియు శ్రీ లక్ష్మీనరసింహా స్వామి తరువాత చక్కగా చెక్కిన రూపాలుగా వ్యక్తమయ్యాయి మరియు అందువల్ల దీనిని పంచరామ నరసింహ క్షేత్రంగా పూజిస్తారు.స్కంద పురాణం ప్రకారం, విష్ణువు యొక్క గుహలో ఆలయం ఉంది, ఇక్కడ చాలా సంవత్సరాల క్రితం అజేయమైన సుదర్శన చక్రం ఈ ఆలయం వైపు మార్గనిర్దేశం చేస్తు భక్తులకు దిక్సూచిలాగా ఉంది.ఇక్కడ ఆరాధన, పూజలను పంచరాత్ర ఆగమము ప్రకారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రసిద్ధ ఆలయానికి స్థానచార్యుడిగా పని చేసిన దివంగత శ్రీ వంగీపురం నరసింహచార్యులు సూచించిన విధంగా ఇక్కడి పూజ విధానాలు జరుగబడుతున్నాయి. 15 వ శతాబ్దంలో, విజయనగర మహా రాజు శ్రీ కృష్ణదేవరాయలు ఆలయం గురించి తన ఆత్మకథలో పేర్కొన్నారు, యుద్ధానికి వెళ్ళే ముందు అతను ఎల్లప్పుడూ ఆలయాన్ని సందర్శిస్తూ ప్రభువును ప్రార్థించేవారు.ఈ ఆలయ పట్టణంలో యాత్రికులు బస చేయటానికి అన్నీ సౌకర్యాలు ఉన్నాయి, అయితే ఇక్కడ కోరికలు నెరవేరిన తరువాత చాలా మంది తమ తలనీలాలను స్వామివారికి సమర్పించుకుంటారు. ఈ పట్టణం రాజధాని మరియు సమీప ముఖ్య పట్టణాలకు ఘాట్ రోడ్డు రహదారి ద్వారా బాగా అనుసంధానించబడి ఉన్నది.భక్తుల కోసమే ఇక్కడ చాలా రెస్టారెంట్లు ఉన్నాయి, ప్రత్యేక దర్శనం, కళ్యాణం, ప్రసాదాలు అందించడం వంటి ఇతర సౌకర్యాలను దేవస్థానం బోర్డు ప్రజలకు అందుబాటులో ఉంచడం కొనసాగుతోంది. ఈ ఆలయం తెలంగాణ ఎంతో ప్రాచుర్యమైనది.





శ్రీ తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
భువనగిరి MP అభ్యర్థి 2024

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 20 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-

# మోడీ ఇలాకాలో పేపర్ లీకేజీల బాగోతం

- బీజేపీ మోడల్ రాష్ట్రంలో పలు ప్రశ్నాపత్రాలు లీక్
- లక్షలాది ఉద్యోగార్థుల ఆశలు ఆవిరి
- నిందితులకు బీజేపీతో సంబంధాలు








ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ

పేపర్ లీకేజీల కారణంగా పరీక్షలు రద్దు కావడమే కాదు. లక్షలాది మంది అభ్యర్థుల ఆశలు ఆవిరవుతున్నాయి. గత ఐదేళ్ల కాలంలో పేపర్ లీకేజీలతో పదిహేను రాష్ట్రాలలో 41 నియామక పరీక్షలు రద్దయ్యాయి. ఫలితంగా సుమారు 1.4 కోట్ల మంది ఉద్యోగార్థులు తీవ్రమైన నిరాశానిస్పృహలకు గురయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో, బిజెపి ప్రభుత్వ ఏలుబడిలో అనేక ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి. పేపర్ లీకేజీ కుంభకోణం కారణంగా మోడీ సన్నిహితుడు, గుజరాత్ సెకండరీ సర్వీస్ సెలక్షన్ బోర్డు ఛైర్మన్ అశిత్

-మిగతా 2 లో



## స్మార్ట్ సిటీ మిషన్ గడువు పొడిగింపు

సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో స్పందించిన కేంద్రం

-హైదరాబాద్

స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న

-మిగతా 2 లో



## విద్యార్థుల సంఖ్యకనుగుణంగా టీచర్ల బదిలీలు

- గత తప్పిదాలకు తావులేకుండా చర్యలు
- బదిలీల్లో వెబ్‌ఆప్షన్ల కేటాయింపు

హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తికనుగుణంగా టీచర్లు లేరు. దాంతో తక్కువ మంది విదార్థులున్న చోట ఎక్కువ మంది ఉపాధ్యాయులు, ఎక్కువ మంది విద్యార్థులున్న చోట తక్కువ మంది టీచర్లు

-మిగతా 2 లో



## అసెంబ్లీలో నిరుద్యోగుల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం

- రాహుల్ గాంధీ హామీ ఏమైంది..?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

ప్రజా స్వేచ్ఛ-బేగంపేట్

అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అసెంబ్లీని స్తంభింపచేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులతో చర్చలు జరపాలని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో నిరుద్యోగ సమస్యలపై దీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్‌ను ఆయన పరామర్శించారు. దీక్ష విరమించాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి మోతీలాల్ నాయక్‌తో మాట్లాడాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట

-మిగతా 2 లో

# రాహుల్‌పై బాధ్యతల బరువు



- మిత్రులను కలుపుకుపోవాలి
- పార్టీలో కుమ్ములాటలను నిలువరించాలి
- తరాల అంతరాలు తగ్గించాలి
- మోడీని దీటుగా ఎదుర్కోవాలి



ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ

రాజకీయాల్లో ఉత్థానపతనాలు సర్వసాధారణమే. పలువురు నాయకులు పడి లేచిన కెరటం మాదిరిగా పరాజయాలు, పరాభవాలను దాటుకుంటూ ప్రజా జీవనంలో తమ ప్రస్థానాన్ని కొనసాగించారు. అలాంటి వారిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాను రాహుల్ అభినందిస్తుంటే ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఆయన వెనుక నిలబడిన దృశ్యాన్ని చూసిన వారికి అదే భావన కలిగి ఉంటుంది. రాజకీయాల్లో రెండు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం లోక్‌సభలో ప్రతిపక్షాల ముందు వరుసలో

-మిగతా 2 లో

# విస్తారంగా భారీ వర్షాలు



- 715 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు
- వచ్చే వారం రోజులు వానలే
- ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ
- రిజర్వాయర్లలోకి ఇంకా చేరని నీరు

ప్రజా స్వేచ్ఛ--హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే వారం రోజులపాటు విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 715 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో అత్యధికంగా 5.28 సెంటీమీటర్ల వర్షం కురిసింది. జులై 7వ తేదీ వరకు రాష్ట్రంలో ఇదే తరహాలో వర్షాలు పడనున్నాయి. ఉత్తర ఒడిశా-గ్యాంగ్‌టక్ పశ్చిమ బెంగాల తీరాలకు ఆనుకొని ఉన్న వాయువ్య బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనం తాజాగా తూర్పు జార?ండ్ ఆ పరిసరాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉన్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. దీనివల్ల తెలంగాణలో కింది స్థాయి గాలులు పశ్చిమ, నైరుతి దిశల

-మిగతా 2లో



## విపక్ష సభ్యుల విశ్వాసం పొందుతారా?

- వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఓం బిర్లా
- గత లోక్‌సభలో ఆయన తీరుపై ప్రతిపక్షాల అసంతృప్తి
- ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు
- బిల్లులను పార్లమెంటరీ కమిటీలకు పంపకుండానే ఆమోదించారన్న అపవాదు
- ఈసారి అప్రమత్తత అవసరమంటున్న ప్రతిపక్షాలు

ప్రజా స్వేచ్ఛ-న్యూఢిల్లీ

లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా రెండోసారి పదవిని చేపట్టారు. స్పీకర్ ఎంపిక విషయంలో అధికార ఎన్డీఏ, ప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం

-మిగతా 2లో



## విద్యుత్‌రంగ ప్రయివేటీకరణకు కాంగ్రెస్ కుట్ర

-హైదరాబాద్

రాష్ట్రంలో విద్యుత్‌రంగాన్ని ప్రయివేటీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని మాజీ విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి మీడియాకు లీకులు ఇస్తున్నారనీ, ఆ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దీనిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని

-మిగతా 2లో

-మిగతా

## మోడీ ఇలాకాలో
# పేపర్ లీకేజీల బాగోతం!

(మొదటి తరువాయి)

ఓరా తన పదవికి రాజీనామా చేశారు. పేపర్ లీకేజి బాగోతంలో ఓ ప్రింటింగ్ ప్రెస్ ప్రమేయం ఉన్నదని వార్తలు వచ్చాయి. ఈ ప్రెస్‌లోనే గతంలో మోడీ రాసిన ఓ పుస్తకాన్ని అచ్చు వేశారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌లోనే కాదు బిజెపి మోడల్ రాష్ట్రమైన గుజరాత్‌లోనూ పరిస్థితి దారుణంగా ఉంది. ఆ రాష్ట్రంలో జరిగిన ప్రభుత్వ ఉద్యోగాల నియామక పరీక్షల్లో భారీ కుంభకోణాలే వెలుగు చూశాయి. నియామక పరీక్షల్లో పేపర్ లీకేజీలను అరికట్టేందుకు గత సంవత్సరం ఫిబ్రవరిలో గుజరాత్ ప్రభుత్వం శాసనసభలో ఓ బిల్లును ఆమోదించింది. రాష్ట్రంలో గత 11 సంవత్సరాల్లో 11 పేపర్ లీకేజీ కేసులు నమోదయ్యాయని, 201 మంది నిందితులపై కేసులు నమోదు చేశామని, 10 కేసుల్లో చార్జిషీట్లు కూడా దాఖలయ్యాయని బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంగా హెూం మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీ మూలాలు బాగా వేళ్లూనుకుపోయాయని, వాటికి బిజెపి పాలనతో సంబంధం ఉన్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన పరీక్షలన్నింటినీ గుజరాత్ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (జిఎస్–ఎస్ఎస్‌బి) నిర్వహిస్తుంది. అనేక పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను అహ్మదాబాద్‌లోని సూర్యా ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్‌లోనే ముద్రించారు. అక్కడి నుండే ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి.

**ప్రశ్నాపత్రాన్ని అమ్ముకున్నారు**

2021లో హెడ్ క్లర్ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షకు సంబంధించిన పేపర్ లీక్ అయింది. ఈ ఉదంతం ప్రభుత్వాన్ని కుదిపేయడంతో గుజరాత్ సెకండరీ సర్వీస్ సెలక్షన్ బోర్డు ఛైర్మన్ అశిత్ ఓరా తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరీక్షకు 88 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షకు ముందే ప్రశ్నాపత్రాన్ని లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపణలు రావడంతో చివరికి పరీక్షను రద్దు చేశారు. ఈ కేసులో గుజరాత్ పోలీసులు 14 వేల పేజీల చార్జిషీటును దాఖలు చేశారు. ఈ కేసు ఇప్పటికీ కోర్టులో నడుస్తూనే ఉంది. సూర్య ప్రెస్‌లోనే పేపర్ లీక్ అయిందని పోలీసులు గుర్తించారు.

**అవినీతిపరుడికి అందలం**

200405లోనే సూర్య ప్రింటింగ్ ప్రెస్‌ను గుజరాత్ యూనివర్సిటీ బ్లాక్‌లిస్టులో పెట్టింది. ఈ ప్రెస్ రాష్ట్రంలోని ఐదు యూనివర్సిటీలకు పరీక్షా పత్రాలు ముద్రించి ఇస్తుంది. ప్రెస్ యజమాని ముద్రేష్ పురోహిత్‌కు ఆర్ఎస్ఎస్, బిజెపితో సంబంధాలున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. అరెస్టు నుండి తప్పించుకునేందుకు ముద్రేష్ కోర్టు నుండి ముందస్తు బెయిల్ పొందారు. ఇక జిఎస్ఎస్ఎస్‌బి ఛైర్మన్‌గా వ్యవహరించిన ఓరా పదవీకాలంలో రెండు ప్రధాన నియామక పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయి. ఆయన హయాంలో పరీక్షా ఫలితాల తారుమారు సహా 61 ఆరోపణలు వచ్చాయి. అయినప్పటికీ ఆయనకు బిజెపి ప్రభుత్వం రెండోసారి అదే పదవిని కట్టబెట్టింది. అహ్మదాబాద్ మేయర్, మున్సిపాలిటీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ సహా అనేక పదవులను ఓరా బిజెపి హయాంలో నిర్వహించారు.

**ప్రభుత్వ ప్రమేయంతోనే : కాంగ్రెస్**

గత దశాబ్ద కాలంలో ప్రభుత్వోద్యోగాలలో నియామకాలకు సంబంధించి 14 పరీక్షా పత్రాలు లీక్ అయ్యాయని కాంగ్రెస్ ప్రతినిధి మనీష్ చెప్పారు. 202021, 202223 మధ్యకాలంలో గుజరాత్‌లో విద్యార్థుల ఆత్మహత్యలు 21 శాతం పెరిగాయి. పరీక్షా పత్రాల లీకేజీలు కూడా ఆత్మహత్యలకు కారణమయ్యాయి. ప్రభుత్వ ప్రమేయం లేకుండా పేపర్ లీకేజీలు ఎలా జరుగుతాయని మనీష్ ప్రశ్నించారు. రాష్ట్రంలో పేపర్ లీకేజీలు వ్యవస్థీకృత నేరంగా మారాయని మండిపడ్డారు. ఉద్యోగ ప్రకటన వెలువడిన వెంటనే రేటు నిర్ణయిస్తారని, లక్షలాది రూపాయలకు ప్రశ్నాపత్రాన్ని అమ్ముకుంటారని తెలిపారు.

# రాహుల్‌పై బాధ్యతల బరువు

(మొదటి తరువాయి)

రాహుల్‌కు స్థానం లభించింది. ఆయన తండ్రి రాజీవ్ గాంధీ, తల్లి సోనియా గాంధీ కూడా గతంలో ప్రతిపక్ష నేతలుగా వ్యవహరించారు. వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో సోనియా దాదాపు ఐదు సంవత్సరాల పాటు ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీకి ఇప్పుడు ఎన్నో అధికారాలు, సౌకర్యాలు లభించాయి.

**ఇప్పటి వరకూ పాత్ర తక్కువే**

ఇరవై సంవత్సరాలకు పైగా ఎంపీగా ఉన్న రాహుల్ గాంధీ చట్టసభలో కేవలం 99 ప్రశ్నలు మాత్రమే వేశారు. 26 చర్చల్లో మాత్రమే భాగస్వామి అయ్యారు. సమావేశాలకు హాజరైంది కూడా చాలా తక్కువే. 2014 నుండి జరిగిన పలు బడ్జెట్ సమావేశాలకు ఆయన హాజరు కాలేదు. అప్పుడప్పుడు మాత్రం తళుక్కుమని సభలో మెరిసేవారు. ఆయన నియమించిన వారు కూడా ప్రధాని మోడీని గట్టిగా నిలదీయలేకపోయారు. ఇప్పుడు రాహుల్ స్వయంగా ప్రతిపక్ష నేత అయినందున ఇకపై ఆయన ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. ఆయన ఆ పని చేస్తారా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

**1984 నుండి 2019 వరకూ**

కాంగ్రెస్ తనంత తానుగా ఇప్పట్లో అధికారాన్ని సొంతం చేసుకునే అవకాశాలు లేవు. 1984 తర్వాత ఆ పార్టీకి లోక్‌సభలో ఎప్పుడూ మెజారిటీ రాలేదు. 1984లో మాత్రం రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్‌కు అత్యధికంగా 404 స్థానాలు వచ్చాయి. ఎనిమిది సంవత్సరాల పాటు రాజకీయ ఎడారిలో గడిపిన కాంగ్రెస్ పార్టీ 2004లో బీజేపీని ఓడించింది. 2009లో కూడా సోనియా నేతృత్వంలోనే కాంగ్రెస్ బలం 200 దాటింది. 2014లో సీన్ రివర్స్ అయింది. ఆ పార్టీ కేవలం 44 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2019లోనూ ఆ పార్టీకి దక్కింది 52 సీట్లే. కాంగ్రెస్ కంటే గాంధీలనే ఎక్కువగా లక్ష్యంగా చేసుకొని మోడీ రాజకీయాలు నడిపారు.

**పాత, కొత్త తరాల కలయికతో**

పది సంవత్సరాల పాటు ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన నరేంద్ర మోడీ ఇప్పుడు తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నారు. మిత్రుల నుండి అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. బీహార్‌కు ప్రత్యేక హెూదా లేదా ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని జేడీయూ అధినేత నితీష్ కుమార్ కోరుతున్నారు. అందుకు మోడీ తలవంచడమో లేదా తిరస్కరించడమో చేయాల్సి ఉంటుంది. ఈ కీలకమైన పరిణామాన్ని రాహుల్ తనకు అనుకూలంగా మలచు కోవాల్సి ఉంటుంది. కాంగ్రెస్‌లో ముఠాల కుమ్ములాటలు కొత్తేమీ కావు. పార్టీ నేతలందరినీ ఏకం చేసి, పార్టీని యుద్ధానికి సన్నద్ధం చేయడం రాహుల్ ముందున్న కర్తవ్యం. కాంగ్రెస్‌లో వృద్ధ నేతల సంఖ్య తక్కువే. యువత, మధ్య వయస్కులే ఎక్కువగా ఉన్నారు. సచిన్ పైలట్, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్, గౌరవ్ గొగోరు, నానా పాటోల్, దీపేందర్ హుడా, శశి థరూర్, భూపేష్ బాఘేల్ వంటి నేతలు వ్యక్తిగతంగా, పార్టీ పరంగా తమ తమ ప్రాంతాలలో విజయాలు సాధించగలరు. వారందరినీ కూడగట్టుకొని, పాత కొత్తల మేలు కలయికతో ముందడుగు వేస్తే రాబోయే కాలంలో బీజేపీని నిలువరించడం కష్టమేమీ కాబోదు. అప్పుడే ఆయన ప్రజా నేతగా ఎదుగుతారు.

## అసెంబ్లీలో నిరుద్యోగుల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం

(మొదటి తరువాయి)

నిలబెట్టుకునే దాకా నిరుద్యోగులు తరఫున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. మోతీలాల్‌ను దీక్ష విరమించాలని కోరగా.. ఇది తన ఒక్కడి పోరాటం కాదని, రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్నానని, ప్రభుత్వం దిగివచ్చేదాకా దీక్ష విరమించబోనని చెప్పారని తెలిపారు. మోతీలాల్‌కు ఏం జరగకముందే ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు. పిల్లల హక్కుల పట్ల ప్రొ॥ఎ.కోదండరాం పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. మోతీలాల్ నాయక్ ఏడు రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ చూపెట్టి నిరుద్యోగులను వాడుకొని వదిలిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ది ఓడదాటే దాకా ఓడ మల్లన్న ఓడ దాటిన తర్వాత బోడి మల్లన్నలా వ్యవహారం ఉందన్నారు. ఆనాడు నిరుద్యోగుల కోసం ప్రొఫెసర్ కోదండరాం, రియాజ్, బాల్మూరి వెంకట్, మురళి, రేవంత్ రెడ్డి అశోక్ నగర్‌లో కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగారని, రాహుల్ గాంధీని అశోక్ నగర్‌కు తీసుకువచ్చి ప్రమాణాలు చేయించారన్నారు. అయితే మీకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయి కానీ నిరుద్యోగులకు రాలేదన్నారు. ఇప్పుడు ఎందుకు మీ గొంతులు మూగబోయాయని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రెండు లక్షల ఉద్యోగాలు ఏడాదిలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని.. ఏడు నెలలైనా ఎందుకు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని నిలదీశారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని, గ్రూప్–1 మెయిన్స్ పరీక్షకు ఆంధ్రప్రదేశ్‌లో 1:100 పిలుస్తున్నప్పుడు ఇక్కడ ఎందుకు సాధ్యంకాదని ప్రశ్నించారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే పోరాటాలు చేస్తుంటే ఎందుకు రాహుల్ గాంధీ పట్టించుకోరో చెప్పాలన్నారు.

## విస్తారంగా భారీ వర్షాలు

(మొదటి తరువాయి)

నుంచి వీస్తాయని అంచనా వేసింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయనీ, దీనివల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని చోట్ల, ఆదిలాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసినట్టు వాతావరణ శాఖ వివరించింది. రానున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఎల్లో హెచ్చరికలు జారీ చేస్తున్నట్టు తెలిపారు. అయితే హైదరాబాద్, ఆ పరిసర ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. ఒక మోస్తరు వర్షాలు కురిస్తే వ్యయసాయానికి అనుకూలంగా ఉంటాయనీ, భారీ వర్షాలైతే నష్టం తప్పదని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు కొమరంభీం, మంచిర్యాల, కామారెడ్డి జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. అదే సమయంలో కరీంనగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్‌నగర్, సూర్యాపేట, హైదరాబాద్ జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. నారాయణ్‌పేట్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్, నల్గొండ జిల్లాల్లో అధిక వర్షాలు కురిసినట్టు వ్యవసాయశాఖ తెలిపింది. మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా వార్షిక సగటు వర్షపాతం 919.0 మిల్లీమీటర్లు కాగా, నైరుతీ రుతుపవనాల వల్ల ఇప్పటి వరకు 720.4 మి.మీ., వర్షపాత మోదైంది. ప్రస్తుత వర్షాకాలంలో ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 38,606 ఎకరాల్లో మాత్రమే వరినాట్లు వేశారు. జొన్నలు 19,870 ఎకరాలు, సజ్జలు 124 ఎకరాలు, మొక్కజొన్న 35,808 ఎకరాల్లో వేశారు. ఈ వారంలో కురిసే వర్షాలపైనే ఆయా పంటల భవిష్యత్ ఆధారపడి ఉంటుందని వ్యవసా యరంగ నిపుణులు చెప్తున్నారు.

## స్మార్ట్ సిటీ మిషన్
# గడువు పొడిగింపు

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వ ం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియనుంది. వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్‌లో ఇప్పటివరకు 45 పనులు పూర్తయ్యాయి. రూ. 518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతు న్నాయి. కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయి. రూ. 287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతు న్నాయి. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. పనులు పూర్తికానందున ప్రజల ప్రయోజనార్థం మేరకు పథకం గడువును పొడిగించాలని కోరారు. దీంతో ఆ పథకాన్ని 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ శనివారం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాల నీ, కొత్త పనుల మంజూరు ఉండవని స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేయనున్నది. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సూచించింది.

## విద్యార్థుల సంఖ్యకనుగుణంగా టీచర్ల బదిలీలు

(మొదటి తరువాయి)

ఉన్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన పొరపాట్లకు తావు లేకుండా విద్యార్థులసంఖ్యకనుగునంగా ఉపాధ్యాయులను బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. పాఠశాల విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా విధివిధానాలు ఖరారు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి టీచర్ల బదిలీల్లో వెబ్ ఆప్షన్లను కేటాయించినట్టు సమాచారం.అదొక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. అక్కడ ఐదవ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుంది. విద్యా శాఖ లెక్క ప్రకారం అక్కడ ఐదుగురు ఉపాధ్యాయులుండాలి. కాని క్లాసుల్లో విద్యార్థుల సంఖ్య సింగిల్ డిజిట్ మాత్రమే. అయినా విద్యా శాఖ ఇష్టా రీతిన ఉపాధ్యాయులను కేటాయించింది. దాంతో విద్యార్థులకు, టీచర్లకు మధ్య సమతూకం కొరవడింది. గత సర్కార్ హయాంలో రాష్ట్రంలోని అనేక స్కూళ్ల పరిస్థితి ఇది. రాష్ట్రంలో కొత్తగా రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఈ తప్పులకు తావు లేకుండా చర్యలు చేపట్టింది. ఇందుకు సంబంధించి విద్యాశాఖ తగు చర్యలు చేపట్టింది. సున్నా నుంచి 19 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఒకరు, 20 నుంచి 60 మంది విద్యార్థులున్న పాఠశాలకు ఇద్దరు, 61 నుంచి 90 మంది విద్యార్థులున్న పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేలా గత ప్రభుత్వం 2015, జూన్, 27న జీవో నెం: 17, 2021, ఆగస్టు 21న జీవో 25 జారీ చేసింది. విద్యార్థుల సంఖ్య, వారికి మెరుగైన విద్యా బోధనను దష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కొన్ని మార్పులతో వెబ్ ఆప్షన్లను కేటాయించింది.

## విపక్ష సభ్యుల విశ్వాసం పొందుతారా?

(మొదటి తరువాయి)

లేకపోవటంతో దేశ చరిత్రలో ఎన్నిక అనివార్యమైంది. అధికార బలంతో చివరకు ఎన్డీఏ అభ్యర్థి ఓం బిర్లానే లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే, ఓం బిర్లా మరో మారు ఎన్నికైనందును ప్రతిపక్షాలు ఆయన హయాంలో లోక్‌సభలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేస్తున్నాయి. ఈ సభలో కూడా అలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు అప్రమత్తంగా ఉండాలని అంటున్నాయి. అయితే, ఆయన ఈ సారి విపక్ష సభ్యుల విశ్వాసాన్ని పొందుతారా? సభను సక్రమంగా నడుపుతారా? పాలక, ప్రతిపక్షాలకు సమానావకాశాలు కల్పించి, సభను ప్రశాంతంగా ఉంచ గలరా? అనే అనుమానాలను రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

**-మణిపూర్ ఎంపీలకు నో ఛాన్స్**

లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా తన మొదటి పదవీకాలంలో 17వ లోక్‌సభలో వ్యవహరించిన విధానాన్ని అప్పటి ప్రతిపక్ష ఎంపీలు తప్పుబట్టారు. అనేక మంది ప్రతిపక్ష ఎంపీలు సమర్థవంతమైన సభ్యులుగా పనిచేయటం కష్టంగా ఉండటమే కాకుండా మొత్తం దేశాన్ని ఆందోళనకు గురిచేసే అంశాలపై మాట్లాడేందుకు అధికార పార్టీ సభ్యులను కూడా అనుమతించ లేదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ఉదాహరణకు.. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు, మణిపూర్ హింసపై కష్టాలను చర్చించినప్పుడు, ఇద్దరు ఎంపీలు మోడీ క్యాబినెట్‌లో విదేశాంగ శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన బీజేపీకి చెందిన ఆర్.కె రంజన్ సింగ్, మోడీ ప్రభుత్వానికి మద్దతిచ్చిన నాగా పీపుల్స్ ఫ్రంట్ లోర్హో ఎస్. ఫోజ్‌లకు బీజేపీ అగ్ర నాయకత్వం కొన్ని ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం తరఫున కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతున్నందున.. సంబంధిత అంశంపై చర్చించొద్దని ఆ ఇద్దరు ఎంపీలకు చెప్పటం గమనార్హం.

## విద్యుత్‌రంగ ప్రయివేటీకరణకు కాంగ్రెస్ కుట్ర

(మొదటి తరువాయి)

ప్రశ్నించారు. పాతబస్తీలో కరెంటు బిల్లు వసూళ్లను అదానీకి అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రయివేటు వ్యక్తులు విద్యుత్ బిల్లులు వసూలు చేసేందుకు పైలెట్ ప్రాజెక్టుగా పాతబస్తీని ఎంచుకున్నారనీ, అది అక్కడికే పరిమితం కాదనీ, క్రమేణా రాష్ట్రం మొత్తం విద్యుత్ బిల్లుల వసూళ్లు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోడీ చెప్పినట్టు చేస్తున్నారనీ, విద్యుత్ సంస్కరణల అమలుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్రం ఎన్ని వత్తిళ్లు తెచ్చినా, విద్యుత్ సంస్కరణలు అమలు చేసేది లేదని మాజీ సీఎం కే చంద్రశేఖరరావు అసెంబ్లీ సాక్షిగా చెప్పారని గుర్తుచేశారు. ఈ సంస్కరణలు అమలైతే విద్యుత్ సబ్సిడీలు, రైతులకు ఉచిత కరెంటు వంటివి ఉండబోవనీ, మోటార్లకు మీటర్లు పెడతారని ఆందోళన వ్యక్తం చేశారు.

# గోరక్షణ శాలకి రక్షణ కరువు





**-అధికారుల పర్యవేక్షణ లేకపోవడం దీనికి కారణమా**
**-గోరక్షణకు ప్రత్యామ్నాయ పరిష్కారాలే లేవా**
**-గోరక్షణ శాల నిర్వాహకుల నిర్వాహకమా**
**-ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న గోశాల వ్యవస్థాపక మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్**

ప్రజా స్వేచ్ఛ- న్యూస్/తొర్రూర్

స్థానిక పట్టణ కేంద్రంలో గోవులను రక్షణ కేంద్రంగా ఏర్పాన్చిన నిర్వాహకులే ఈ రక్షణ చాలను ఒక భక్షణశాలగా మార్చడంతో, గోరోధనా వర్ణాతితంగాఉంది.గోశాలలో పశువులకు సరైన వసతి లేక ఇబ్బందికి గురవుతున్న పశువులు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆదివారం గోశాల వ్యవస్థాపక మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ పట్టణ కేంద్రంలోని స్థానిక గోశాలను సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోశాలలో ఉన్నటువంటి పశువులను ప్రస్తుతం ఉన్న నిర్వహణ కమిటీ పట్టించుకోకపోవడంతో పశువులు అనారోగ్యానికి పాలవుతున్నాయనీ తెలుపుతూ వర్షాకాలంలో ఆ పశువులు తడుస్తూ మరియు వాటిపై క్రిమి కీటకాలు వాలడం జరుగుతుందని దానితో అందులోని పశువులు వ్యాధులకు గురవుతున్నాయని పేర్కొంటూ ఇటీవల అనారోగ్యానికి గురై ఐదు పశువులు మరణించడం జరిగిందని అదేవిధంగా గోశాల అకౌంట్లో లక్షల రూపాయలు ఉన్నప్పటికీ వాటిని సంరక్షణ కోసం ఖర్చు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదేవిధంగా గోశాల పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా మారి గోవుల ప్రాణాలు తీస్తుంటే నిర్వాహకు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఎప్పటికైనా నిర్వాహకులు గోశాలలో శాశ్వత షెడ్డు వేసి గోవుల రక్షణకై ఎప్పటికప్పుడు వెటర్నరీ డాక్టర్ తో పరిక్షలు చేయించి వాటిని కాపాడవలసిందిగా కోరారు. గోవుల రక్షణే ధ్యేయంగా పనిచేయవలసిన గోషాల నిర్వాహకులు వాటికి రోజురోజుకూ నరకం చూపిస్తూ గో రోదన కు గురి చేస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించినిర్వాకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గోషాల ను సీజ్ చేసి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గో ప్రేమికులు బంధు కుమార్, జాటోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం




ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో1988 1989వ బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.జడ్పిహెచ్ఎస్ టేకుల సోమవారంలో తమకు విద్య నేర్పిన గురువులను ఆహ్వానించి ,వారినిసన్మానించడం జరిగింది.చిన్ననాటి జ్ఞాపకాలను గురు చేసుకున్నారు,అంతేకాకుండా తాముచదువుకున్న స్కూలుకు ఏదైనా సహాయం చేయాలని స్కూల్లో వాటర్ ప్లాంట్ రిపేరింగ్ కై సుమారుగా 25 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.ఇట్టి సమావేశంలో నాడు విద్య నేర్పినగురువులు రంగయ్య ప్రవీణ్ కుమార్ అశోక్ రావు సంజీవరాణి అల్లి షరీఫ్ లక్ష్మణ చారి రాములు,విద్యార్థులు కృష్ణ యాదిరెడ్డి రోషాలు స్వామి రామ హరి,జంగారెడ్డి,మార్క భాగవంత,శ్రీనివాస్,వెంకటేష్,పాల్గొన్నారు.

## పాల సంఘం ఛైర్మన్ డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు



ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లె పహాడ్ గ్రామంలో నూతన ఛైర్మన్ గా పోకల బిక్షపతిని మరియు ఇద్దరు డైరెక్టర్లను పాలేటి వెంకటేశం, ఆలంశెట్టి వెంకటేశంలను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లె పహాడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మరియు సిపిఐ పార్టీ గ్రామ శాఖ పాల్గొనడం జరిగింది. నూతనంగా ఎన్నికైనటువంటి ఛైర్మన్ డైరెక్టర్లను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న వారిని శాలువాలతో ఘనంగా సన్మానించినారు.

## తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జడ్పీ ఛైర్మన్





ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ధర్మారం, వీరారెడ్డి పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జడ్పీ ఛైర్మన్ వెల్మినేటీ సందీప్ రెడ్డి. ఆదివారం రోజు ధర్మారం గ్రామంలో కాంపౌండ్ వాల్ కు 3.50 లక్షలు, సీసీ రోడ్డుకు5 లక్షలు మరియు వీరారెడ్డి పల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు 2 లక్షలు విలువ కలిగిన పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైఎస్ ఛైర్మన్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల, పీఏసీఎస్ ఛైర్మన్ నర్సింహారెడ్డి, మండల నాయకులు ,ఆయాగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొలనుపాకలో గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పీ ఛైర్మన్ వెల్మినేటీ సందీప్ రెడ్డి

**-జైన్ దేవాలయాన్ని సందర్శించిన జడ్పీ ఛైర్మన్**



ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జైన్ దేవాలయాన్ని సందర్శించిన అనంతరం గ్రంథాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జడ్పీ ఛైర్మన్ వెల్మినేటీ సందీప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలేరు జడ్పీటీసీ మాజీ శాసనసభ సభ్యులు కుడుదల నగేష్ , మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య , మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డి , రాంప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కలకుంట్ల సుభద్రమ్మ కుటుంబ సభ్యులకు 5 వేల ఆర్థిక సహాయం



ప్రజా స్వేచ్ఛ- ,ఆలేరు ఆర్సీ :

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 5000 రూపాయలు అందజేత.యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన సుధాగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కలకుంట్ల సుభద్రమ్మ మరణించడంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు కుటుంబ సభ్యుడు కలకుంట్ల బాలయ్యకు అందజేశారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆదివారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సుదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు వారు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసిఎల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూకుట్ల ఇస్తారి,గజం వంశి,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్యకీ మంత్రి పదవి ఇవ్వాలి

**-ఆలేరు తోపుదు బండ్ల యూనియన్**

ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ :



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా ఆలేరు ఎమ్మెల్యే బీర్లు ఐలయ్యకి కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి ఇవ్వాలని ఆలేరు బస్టాండ్ తోపుడు పండ్ల బండ్ల యూనియన్ కోరడం జరిగింది. బీసీ బిడ్డ అయినా బీర్ల ఐలయ్యకి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బీసీ బిడ్డకు మంత్రి పదవి ఇవ్వాల్సిందిగా మేము కోరుకుంటున్నాము. పండ్ల బండ్ల యూనియన్ ఆలేర్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, సంఘం సభ్యులు యాట రాము, బరిగే శ్రీనివాస్, కటకం రవి, బొద్దుల శీను, యాట రమేష్, గాజ బిక్షపతి, లింగాల భూలక్ష్మి, ఎండి కాజా, ఆరె మల్లమ్మ, గోపాలకృష్ణ, యాదగిరి, కాసుల భాస్కర్, ఆరే సందీప్, ఆకుల ఎల్లయ్య, కటకం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం**



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు మరియు పెన్షన్ల కోసం ధరకాస్తు చేసుకొనీ ఎదురు చూస్తున్న అర్హులందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు మరియు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆత్మకూరు(ఎం) మండలంలో ముఖ్య కార్యకర్తలా సమావేశంలో మాట్లాడుతు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కొత్త రేషన్ కార్డులు మరియు పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ప్రభుత్వం నుండి రేషన్ కార్డు మరియు పెన్షన్లపై స్పష్టత రాకపోవడంతో ఎదురు చూస్తున్న ధరకాస్తు దారులు ఆందోళన చెందుతున్నారాని అన్నారు. రేషన్ కార్డు లేక పోవడంతో పేద కుటుంబాలకు అందడంలేదని, రేషన్ కార్డులకు ధరకాస్తు చేసుకున్న వారిలో అరవై శాతం మంది ప్రజలు దినసరి కూలీలె ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్, పథకాలకు అర్హత కలిగిన వారు ఉన్నను, తెల్ల రేషన్ కార్డులు లేక వారిని అనర్హులుగా గుర్తిస్తున్నారని దీంతో పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తెల్ల రేషన్ కార్డు మరియు పెన్షన్లను అర్హులందరికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండాల కమిటీ సభ్యులు తుమ్మల సత్య నారాయణ రెడ్డి ,ఎరుకల పాపయ్య,సిఐటియు సలహాదరుడు సామ శ్రీనివాస్ రెడ్డి,అఖిలేష్ మరియు తదితరులు పాల్గోన్నారు.

# పాల సంఘం చైర్మన్ గా తుమ్మల సత్యనారాయణ రెడ్డి ఎన్నిక

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో ఆదిసంఘం, కార్యాలయంలో నూతనంగా పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది. పాల సంఘం చైర్మన్ గా తుమ్మలసత్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇద్దరు డైరెక్టర్లను పోలేపల్లి బిక్షపతి ఇంజమూరి రమేష్ ఎన్నికల అధికారి పోలపల్లి శ్రీనివాస్ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి చెరుకు శివయ్య గౌడ్ ఈతాప రాములు మొగిలిపాక నరసింహ మెట్టు కొండల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, స్వామి,బాలకృష్ణ, పరమేశ,వీరస్వామి, అశోక్,బాలనరసింహ జంగయ్య,ఎల్లస్వామి,మల్లేష్ గౌడ్,గ్రామ పెద్దలు పాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన పూల నాగయ్యను సన్మానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా స్వేచ్ఛ-,ఆలేరు ఆర్సీ :

క్రీడా రంగానికి వన్నెతెచ్చిన ఘనత పూల నాగయ్యదని ప్రభుత్వం నుంచి ఇప్పుడు ప్రమోషన్ రావచ్చు కానీ ప్రజలలో ఎప్పుడో ప్రమోషన్ ఆయనకు వచ్చిందని ఎంతో మంది క్రీడాకారులను తయారుచేసిన ఘనత పూల నాగయ్యదని ఆ స్వామివారి ఆశీస్సులతో మరింత మంది క్రీడాకారులను తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన పిఈటి పూల నాగయ్యకు ఫిజికల్ డైరెక్టర్ గా ప్రమోషన్ వచ్చి ఆలేరుకు బదిలీగా వచ్చిన సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు జరిగిన అభినందన కార్యక్రమంలో పూల నాగయ్య లక్ష్మి దంపతులను ఎమ్మెల్యే పూలమాల, శాలువాతో సన్మానం చేశారు. క్రీడా పోటీలకు సంబంధించి అనేక సందర్భాల్లో తన వద్దకు వచ్చి క్రీడాకారులకు కావలసిన వస్తువులు మాత్రమే అడిగాడు కానీ తన స్వార్థానికి ఏది నాగయ్య అడగలేదని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. నిస్వార్థపరుడు మట్టిలో మాణిక్యాలను తయారు చేసిన శిల్పి పూల నాగయ్యను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన బీజేపీ శ్రేణులు



ప్రజా స్వేచ్ఛ- న్యూస్/తొర్రూర్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గౌ' శ్రీ 'జి.కిషన్ రెడ్డి గారిని ఈరోజు హైదరాబాద్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ తొర్రూరు శ్రేణులు.. నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణంలో మోడీ గారి మంత్రి వర్గం లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గా ఎన్నికైన తర్వాత ఈరోజు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పటిష్టత కోసం మరింత పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, ఓబీసీ మోర్చ రాయపర్తి మండలం అధ్యక్షుడు పెండ్యాల గణేష్ తదితరులు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారిని కలవడం జరిగింది.

# మహిళలపై దాడి ని ఖండిస్తూ ప్రజా సంఘాల నిరసన

-భూ మాఫీయా దౌర్జన్యాలను, దందా లను వ్యతిరేకించాలని తెలంగాణ ఉద్యమ కారుడు డాక్టర్ కె వి . కృష్ణారావు, భాద్రు నాయక్ పిలుపు



ప్రజా స్వేచ్ఛ- /ఖమ్మం టౌన్

భూమికి సంబంధించిన వివాదం కోర్టు పరిధిలో ఉండగా కొందరు భూ మాఫీయా గా తయారై స్థలం తమదేనంటూ ఆ భూమిలో ప్రవేశించి, అక్కడున్న మహిళలపై దౌర్జన్యం , పాశవిక దాడి చేయడానికి ఖండిస్తూ ఆదివారం జిల్లా పరిషత్ సెంటర్ లో పలు ప్రజా సంఘాలు నిరసన ప్రకటించాయి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీర నారీమణుల ఆశయ సాధన సమితి , మహాత్మ జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ బాధ్యులు ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక స్థల వివాదం కోర్టు పరిధిలో ఉండగా ఇరుపక్షాలు ఆ స్థలంలో ప్రవేశించకూడదని , కోర్టు తుది తీర్పు వచ్చేవరకు ఉండకుండా వాసిరెడ్డి శ్రీనివాస్ మరి కొందరు ఆ స్థలంలో ప్రవేశించి , ఈ స్థలం తమదేనంటూ మహిళలపై దాడికి దిగటం హేయమైన చర్య అన్నారు. ఇలా ఒకసారి కాకుండా పలుసార్లు కూడా దాడులకు పాల్పడటం గమనిస్తుంటే కొంతమంది స్థానిక అధికారుల అండదండలు ఉన్నట్లు కనిపిస్తుందనీ ఆరోపించారు. ఖమ్మం నగరంలో ఒక భూ మాఫియా కొత్తగా తయారై భూ దందాలకు పాల్పడుతున్నట్లుగా ఈ ఉదంతం స్పష్టం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు వలె ఖమ్మం నగరంలో కూడా భూ మాఫియా తయారైందని , అధికారులు దీనిపై దృష్టి సారించకుండా వదిలి వేస్తే ప్రభుత్వ భూములను కూడా ఈ మాఫియా కబ్జా చేయడం ఖాయమన్నారు. ఈ స్థలం తమదే అని అంటున్న వాసిరెడ్డి శ్రీనివాస్ ఇందులో రాజకీయ నాయకులను లాగడం ఎందుకని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు కూడా వాస్తవాలను పరిశీలించకుండా గుడ్డిగా ఒక వ్యక్తిని నమ్మడం సమాజ సం కాదన్నారు. కోర్టు, పోలీసుల వ్యవస్థ ఉండగా క్రిమినల్స్ తరహాలో వాసిరెడ్డి శ్రీనివాస్ వంటి వ్యక్తులు చట్టాన్ని తమ చేతులు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. పదేపదే ఈ విధమైన దౌర్జన్యాలకు పాల్పడితే క్షమించేది లేదని , ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఈ సమస్యను ఎదుర్కొంటామని , దీనిపై మరింత ఆందోళన కార్యక్రమాలను తలపెడతామని హెచ్చరించారు.

# మహిళా బిల్లులోబిసి మహిళలకు 33 శాతం నుండి అందులో 50% రిజర్వేషన్లు కల్పించుటకు చట్టాన్ని సవరించాలని కోరుతున్నాము



కొండూరి లీలావతి చంద్రయ్య ప్రజాపతి బి.సి మహిళ రాష్ట్ర నాయకురాలు



తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి బీసీ మహిళ రాష్ట్ర నాయకురాలు



అలేఖ్య హైకోర్టు న్యాయవాది తెలంగాణ

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

-సంయమనాన్ని చేతగాని వారిగా భావించకూడదు !

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య గారు మరియు శ్రీమతి తరిగొప్పుల లక్ష్మీ గారు మరియు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గార్లు మాట్లాడుతూ బీసీ బిల్లులో 33% మహిళలకు రిజర్వేషన్లు ఆమోదించగా అందులో 50 శాతం బీసీ మహిళలకు కేటాయించాలని శ్రీమతి పేరం అలేఖ్య న్యాయవాది గారు కోరారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ స్వతంత్ర భారత దేశంలో బీసీ కులాల పురుష సమాజాన్ని వెట్టిచాకిరికి బానిసతనానికి ఉపయోగించుకుంటూ అగ్రవర్ణాలు అన్ని విధాలా బీసీ కులాల వారిని దోపిడీ చేస్తున్నాయి అని శ్రీమతి తరిగొప్పుల లక్ష్మీ మహేందర్ ప్రజాపతి గారు అన్నారు రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా బీసీ కులాల వారు ఎదగకుండా అగ్రవర్ణాల వారు అనగ ద్రొక్కుతూ వస్తున్నారనీ ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యమైన శాఖలలో అన్నింటిలోనూ అగ్రవర్ణాలకు సంబంధించిన ఉద్యోగస్తులే విధులు నిర్వహిస్తున్నారనీ బీసీ కులాల వారికి ఏ శాఖలోనూ ఏ రంగంలోనూ సరైన ప్రాతినిధ్యము లభించడం లేదనీ ఇది చూస్తూ బీసీ మహిళా సమాజం ఊరుకునే పరిస్థితి నుండి ఉగ్రరూపం దాల్చే పరిస్థితికి వచ్చిందనీ ఇక ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కులాల పురుష సమాజానికి మహిళా సమాజానికి సరైన జవాబుదారితనం చూపించకుంటే సహించే పరిస్థితి బీసీ మహిళా లోకంలో లేదనీ శ్రీమతి అలేఖ్య న్యాయవాది గారు అన్నారు నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో 24వ తేదీ నుండి ప్రారంభం అయిన సమావేశాల్లో బిసి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే విధంగా గత ఏడాది ఆమోదించిన 33% మహిళా బిల్లులో సవరణ చేసి బిసి మహిళలకు స్థానం కల్పించాలని అధికారికంగా పదవులు చేపట్టడానికి అవకాశం కలిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గారు శమఅన్నారు ఇంకెంతో కాలం ఓపిక పట్టే పరిస్థితి బీసీ సమాజంలో నశించిపోయిందనీ ఇక రాష్ట్రాల్లో జరిగే శాసనసభ ఎన్నికలలో కూడా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు 50% కల్పిస్తూ మహిళా బిల్లులో ఆమోదించిన 33 శాతం లో బీసీ మహిళలకు 50 శాతం అందులో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామని సంయుక్తంగా అన్నారు 543 మంది పార్లమెంటు సభ్యులు లోక్సభలో ఉన్నందున 33 శాతం అనగా కనీసం 170 మంది మహిళలు పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కావలసి ఉన్నదనీ కానీ మొన్నటి ఎన్నికలలో పార్టీలు ఏ ఒక్క పార్టీ కూడా సరైన నిష్పత్తిలో మహిళలకు టిక్కెట్లు ఇవ్వలేదనీ గెలిపించుకునే ప్రయత్నం చేయలేదనీ నామ్ కే వాస్తిగా సమర్థులైన కొంతమంది మహిళా నాయకులకు టికెట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారనీ అదే మహిళా రిజర్వేషన్ ఉన్నట్లయితే 170 మంది మహిళలు పార్లమెంటు సభ్యులుగా గెలిచేవారనీ ఆ 170 మందిలో 50% బీసీ మహిళలు అన్నప్పుడు 85 మంది బీసి మహిళలు కూడా పార్లమెంటు సభ్యులుగా లోక్సభలో ప్రవేశించేవారనీ అలేఖ్య గారు అన్నారు ఈ విధంగా తప్పించుకుంటూ తిరిగితే బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వము సరైన రుచి చూడవలసిందేనని హెచ్చరిస్తున్నామనీ అన్నారు

## నేటి నుంచి అమల్లోకి 3 కొత్త చట్టాలు





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం అనే మూడు కొత్త చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దేశంలో అమలువుతున్న ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో ఇవి రానున్నాయి. ఈ చట్టాలు శిక్షల కంటే న్యాయానికి ప్రాధాన్యత ఇస్తాయని, భారతీయ ఆదర్శాలను ప్రతిబింబిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గతంలో పేర్కొన్నారు.





సిద్దిపేటలో జులై 28న జరిగే సిద్దిపేట 2వ ఎడిషన్ హాఫ్ మారాథాన్ పోస్టర్ ను చేర్యాల సీఐ శ్రీనివాస్ మరియు ఎస్ఐ దామోదర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ గారు మాట్లాడుతూ ఆరోగ్యం పరిరక్షణ లో భాగంగా 5 %ఎఎం, 10ఎఎం 21.2ఎఎం% కేటగిరి లలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని ఆయా కేటగిరి లలో ఎక్కువ మంది రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మిస వెంకటేశ్వర్లు, బాల భాస్కర్, సిద్దిపేట రన్నర్ అసోసియేషన్ ప్రతినిధి అమరేందర్ రెడ్డి, బూరుగు కనకయ్య, అంబాల వెంకటేష్ దాసరి పర్శరాములు, పవన్, సిద్దారెడ్డి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు...

# గోరక్షణ శాల లేక బక్షణ శాల







**-అధికారుల పర్యవేక్షణ లేకపోవడం దీనికి కారణమా**
**-గోరక్షణకు ప్రత్యామ్నాయ పరిష్కారాలే లేవా**
**-గోరక్షణ శాల నిర్వాహకుల నిర్వాహకమా**
**-ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న గోశాల వ్యవస్థాపక మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్**

ప్రజా స్వేచ్ఛ- న్యూస్ తొర్రూర్
స్థానిక పట్టణ కేంద్రంలో గోవులను రక్షణ కేంద్రంగా ఏర్పాన్సిన నిర్వాహకులే ఈ రక్షణ చాలను ఒక భక్షణశాలగా మార్చడంతో, గోరోధనా వర్ణాతితంగా ఉంది. గోశాలలో పశువులకు సరైన వసతి లేక ఇబ్బందికి గురవుతున్న పశువులు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆదివారం గోశాల వ్యవస్థాపక మాజీ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ పట్టణ కేంద్రంలోని స్థానిక గోశాలను సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గోశాలలో ఉన్నటువంటి పశువులను ప్రస్తుతం ఉన్న నిర్వహణ కమిటీ పట్టించుకోకపోవడంతో పశువులు అనారోగ్యానికి పాలవుతున్నాయనీ తెలుపుతూ వర్షాకాలంలో ఆ పశువులు తడుస్తూ మరియు వాటిపై క్రిమి కీటకాలు వాలడం జరుగుతుందని దానితో అందులోని పశువులు వ్యాధులకు గురవుతున్నాయని పేర్కొంటూ ఇటీవల అనారోగ్యానికి గురై ఐదు పశువులు మరణించడం జరిగిందని అదేవిధంగా గోశాల అకౌంట్లో లక్షల రూపాయలు ఉన్నప్పటికీ వాటిని సంరక్షణ కోసం ఖర్చు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అదేవిధంగా గోశాల పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా మారి గోవుల ప్రాణాలు తీస్తుంటే నిర్వాహకు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఎప్పటికైనా నిర్వాహకులు గోశాలలో శాశ్వత షెడ్డు వేసి గోవుల రక్షణకై ఎప్పటికప్పుడు వెటర్నరీ డాక్టర్ తో పరిక్షలు చేయించి వాటిని కాపాడవలసిందిగా కోరారు. గోవుల రక్షణే ధ్యేయంగా పనిచేయవలసిన గోషాల నిర్వాహకులు వాటికి రోజురోజుకూ నరకం చూపిస్తూ గో రోదన కు గురి చేస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించినిర్వాకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గోషాల ను సీజ్ చేసి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గో ప్రేమికులు బంధు కుమార్, జాటోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సీఎం రేవంత్






ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డీ శ్రీనివాస్ భౌతిక కాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఆదివారం ఉదయం నిజామాబాద్‌లోనీ డీఎస్ నివాసానికి చేరుకున్న సీఎం రేవంత్.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించారు. నివాళులర్పించి.. డీఎస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. కాంగ్రెస్ పార్టీకి డీఎస్ చేసిన సేవలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త డీఎస్ అని పేర్కొన్నారు. వివిధ హోదాల్లో పనిచేసిన డీఎస్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో డీఎస్ చొరవ చాలా ఉందన్నారు. సోనియా గాంధీని ఒప్పించడంలో కీలకంగా పని చేశారని సీఎం చెప్పారు. ఆలోచన విధానం, పనితీరు బాగుండడంతోనే రెండుసార్లు పీసీసీ అధ్యక్షుడిగా నియమించారన్నారు. సోనియా గాంధీ స్వయంగా శ్రీను హౌ ఆర్ యూ అని పలకరించే వారన్నారు.

**ఆయన కోరిక నెరవేర్చాం..**
డీఎస్ తిరిగి కాంగ్రెస్‌లో చేరాలని అనుకుంటున్నట్లు తనను అడిగారని సీఎం రేవంత్ తెలిపారు. ఎలాంటి పదవుల ఆశ లేదని, తన చివరి ఘడియల్లో పార్టీ జెండా తన దేహంపై ఉండాలని అన్నారని గుర్తు చేశారు. ఆ మేరకు నివాళ్ళు అర్పించామని.. డీఎస్ చివరి కోరిక తీర్చామన్నారు సీఎం రేవంత్. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టామని తెలిపారు. డీఎస్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విశ్వాసపాత్రుడైన డీఎస్‌ను కోల్పోవడం కాంగ్రేస్‌కు తీరని లోటన్నారు. రాహుల్ గాంధీ ప్రత్యేకంగా తన సానుభూతి తెలిపారని చెప్పారు. డీఎస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి స్మృతి కార్యక్రమాలు చేయాలో నిర్ణయిస్తామన్నారు. డీఎస్‌కు నివాళులు అర్పించిన అనంతరం సీఎం రేవంత్ తిరిగి హైదరాబాద్ బయలుదేరారు..

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి**

# తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు!





**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి**

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్
తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.నేటి నుంచి బుధవారం వరకు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య,పశ్చిమ మధ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన ఆవర్తనం ప్రభావంతో ఉత్తర ఒడిశా తీరం వద్ద వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని..ఇది సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# బాధితుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ




ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/పర్వతగిరి:
మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ పాషా ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి గౌస్ పాషా ఇంటికి వెళ్లి పరామర్శించి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు తోపాటు మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఉప సర్పంచి రంగు జనార్ధన్, కంటెం సుధాకర్, జంగ సాంబయ్య, పోకల శంకర్, మంద రవి, పాపారావు, గడ్డం బాబు తదితరులు పరామర్శించారు.

# డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువన వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకులు,కాశ్మీర్ 370 ఆర్టికల్ ను మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న,ఏక్ దేశ్ మే దో ప్రధాన్ దొ నిసాన్ నహీ చలేగా అనే నినాదంతో పోరాడిన మాజీ కేంద్ర మంత్రి వర్యులు, కీర్తిశేషులు డా,శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి,బలిదాన్ దివాస్ సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు 23 జూన్ నుండి 6 జూలై వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నపక్షోత్సవల్లో భాగంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్,బిజెపి జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య, బిజెపి అసెంబ్లీ కో- కన్వీనర్ రాచకొండ కృష్ణ,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,బిజెపి మండల ఉపాధ్యక్షులు డోగుపర్తి సంతోష్ దయ్యాల వెంకటేష్, బీజేవైఎం భువనగిరి అసెంబ్లీ కో- కన్వీనర్ బుంగమట్ల మహేష్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రేగూరి అమరేందర్,మైసోల్ల మచ్చగిరి,బీజేవైఎం మండలాధ్యక్షులు రంజిత్ రెడ్డి,కీర్తి వెంకటేశం. మాటూరి శివకుమార్. బర్ల మల్లేష్. గుండా సందీప్ కుమార్,రేగు శ్రీధర్ నాగరాజు,ఆవనగంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల తొమ్మిదో తారీఖు లంబాడిలందరు శీతల పండగ జరుపుకోవాలంటున్న లంబాడీల ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ సెక్రటరీ తేజావత్ రాంమూర్తి నాయక్.



తరంగాలు న్యూస్ మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజక వర్గం సిరోల్ మండలం, మన్నెగూడెం గ్రామానికి చెందిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ సెక్రటరీ తేజావత్ రాంమూర్తి నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు తేజావత్ రాంమూర్తి నాయక్ మాట్లాడుతూ ఈ నెల తొమ్మిదో తారీఖు లంబాడిలందరు శీతల పండగ జరుపుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు. లంబాడీల ఐక్యవేదిక జాయింట్ సెక్రెటరీ రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ యాదవ్,చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ నాయక్ లు,లంబాడీల ఐక్యవేదిక లైవ్ అసెంబ్లీ సెక్రటరీ తేజావత్ రాంమూర్తి నాయక్ నియామక పత్రం అందజేశారు. అనంతరం తేజావత్ రాంమూర్తి నాయక్ మాట్లాడుతూ తనను నియమించిన రాజ్ కుమార్ యాదవ్ రమేష్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. లంబాడీల విద్య,వైద్య,ఉద్యోగం రాజకీయ ఇతర అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,యువతను పగతి చైతన్యం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వేస్ట్ జోన్ డీసీపీ





స్వేచ్ఛ-ప్రతినిధి/వర్ధన్నపేట:
మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆదివారం వేస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. 100 డయల్ కేసుల్లో తక్షణమే స్పందించాలని సూచించారు. ఫిర్యాదుదారులతో డిసిపి నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సిబ్బందికి తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పరిసర ప్రాంతాలను పరిశీలించి,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై తన సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసిపి నరసయ్య, ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బంది అశోక్, తదితరులు ఉన్నారు.

# రూ.655 కోట్లతో 6 రోడ్లు మంజూరు

**-రాష్ట్ర వ్యవసాయ,శాఖ మంత్రి తుమ్మల**




ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : గతంలో ఉన్న జాతీయ రహదారులకు ఇపుడు ఉన్న జాతీయ రహదారులకు సాక్షాత్తు ముఖ్యమంత్రి డిల్లీ వెళ్లినప్పుడల్లా కేంద్ర మంత్రులతో దగ్గర లిస్ట్ పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు రూ.655 కోట్ల తో ఈ సంవత్సరం 6 రోడ్లు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు.ఆయా వివరాలను తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో వివరించారు. గతంలో తాను ఆర్ అండ్ బి మంత్రిగా ఉన్నప్పుడు ఈ రహదారుల గురించి ప్రతిపాదన చేసినట్లు గుర్తు చేశారు. కొత్తగూడెం-పాల్వంచకు బైపాస్ రోడ్డు 25 కిలోమీటర్ల మేర రూ.450 కోట్లు, ఎన్ హెచ్ 365ఏ ఎన్ హెచ్ 163జి మిస్సింగ్ లింక్ కలపడానికి 6 కిలోమీటర్ల మేర రూ.125 కోట్లు, భద్రాచలం పట్టణంలో ఎన్హెచ్30 అభివృద్ధి కోసం 7 కిలోమీటర్ల మేర రూ.50 కోట్లు కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి రూ.2.64 కోట్లు కిన్నెరసాని పాత బ్రిడ్జి పక్కన కొత్త బ్రిడ్జి కోసం రూ.20.22 కోట్లు కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు 7 కోట్లు మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జాతీయ రహదారుల అభివృద్ధి కోసం 654.86 కోట్ల రూపాయల పనుల కోసం ఆమోద ముద్ర పడిందన్నారు. రానున్న మూడు నెలల్లో డిపిఆర్ తయారుచేసి పనులు ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు.ముఖ్యంగా ఆ రోజుల్లో విజయవాడ- జగదల్పూర్ జాతీయ రహదారి మంజూరు చేసినప్పుడు రుద్రపూర్ నుంచి పాల్వంచ ఊరు బయటికి తీసుకువెళ్లాలని ఆలోచనతో ఉన్నప్పుడు కొత్తగూడెం ప్రజల కోరిక మేరకు ఊర్లో నుంచి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. నేడు ట్రాఫిక్ పెరగటంతో బైపాస్ రోడ్డు అడిగామన్నారు.

అను శెట్టిపల్లి నుంచి కొత్తగూడెం నుంచి తిరిగేసుకుని పాల్వంచ రోడ్డు కలుస్తుందన్నారు . అది మొత్తం 25 కిలోమీటర్లు. కొత్తగూడెం అనుసందంగా ఉన్న జాతీయ రహదారికి అన్ని రోడ్లు కలిసే విధంగా నిర్ణయించడం జరిగిందన్నారు . ఈ రోడ్డు రూ. 450 కోట్లతో ప్రతిపాదన పెట్టడం జరిగింది. రెండోది జాతీయ రహదారికి శాంక్షన్ వచ్చింది కాబట్టి రూ. 125 కోట్ల తో 7 కిలోమీటర్ల తో ఖమ్మం చూట్టూ రింగ్ రోడ్డు మాదిరిగా ఏర్పడుతుందన్నారు. ఖమ్మం చూట్టూ వచ్చే రింగ్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ కాబట్టి ఎక్కడ బడితే అక్కడ రోడ్లు ఎక్కడానికి ఉండదు. నేషనల్ హైవే ఎగ్జిట్ ఇచ్చిన వాటి నుంచి రోడ్ ఎక్కాలి. ఖమ్మం నగరం చుట్టూ ఉన్న రహదారికి సర్వీస్ రోడ్ కావాలని కేంద్రానికి కోరడం జరిగిందని మంత్రి తుమ్మల వివరించారు. మూడో ది భద్రాచలం టౌన్ లో ఉన్న కొత్త బ్రిడ్జి నుంచి ఊరు చివరి వరకు 7 కిలోమీటర్ల వరకు 6 లైన్ రహదారి విస్తరణ కోసం రూ. 50 కోట్ల తో మంజూరు చేశారు. జాతీయ రహదారిలో ఉన్న నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ పాత్ బ్రిడ్జి రూ.2.46 కోట్ల తో, పాల్వంచ దగ్గర బ్రిడ్జి రెండో బ్రిడ్జి నిర్మాణం కోసం 20.22 కోట్ల తో అదేవిధంగా కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్డు వరకు రూ. 7 కోట్ల కు ప్రతిపాదన తయారు చేయడం జరిగింది.అది కూడా శాంక్షన్ ఇవ్వడం జరిగింది. భద్రాచలం నుంచి ఏటూరు నాగారం గతంలో శాంక్షన్ ఇచ్చారు కానీ నెంబర్ ఇవ్వలేదు. గొదావరి వెంట బొగ్గ గనుల ఉన్నాయి కాబట్టి నేషనల్ హైవే అడిగాం. అది 93 కోట్ల. జగ్గయ్యపేట, తల్లాడ వైరా, కొత్తగూడెం రోడ్డు వస్తే నాలుగు లైన్లో రోడ్డు విస్తరణ పెండింగ్ లో ఉంది. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అది కూడా కేంద్రానికి నివేదిక ఇవ్వడం జరిగింది. భద్రాచలం టు రాజమండ్రి జాతీయ రహదారి గతంలో ఇవ్వడం జరిగింది పోలవరం ముంపు ప్రాంతం కావడంతో అది పెండింగ్లో పెట్టారు దానిని దమ్మపేట నుంచి అశ్వరావుపేట కి ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కొత్త గా ఖమ్మం నగరం సమీపంలోని నాయుడుపేట నుంచి రాపర్తి నగర్ వరకు రెండు బ్రిడ్జిలు అడుగుతున్నాము. శ్రీ శ్రీ విగ్రహం దగ్గర ఒక ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఎన్టీఆర్ సర్కిల్ దగ్గర ఒక బ్రిడ్జి నిర్మాణం జరిగితే సిగ్నల్ ఫ్రీ ఉంటుంది కాబట్టి ఎవరికి ఇబ్బందులు ఉండదు. దీనికి రూ 80 కోట్లతో ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమం లో నగర మేయర్ పునుకొల్లు నిరజా, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. దుర్గాప్రసాద్, నేషనల్ హై వే అధికారులు తదితరులు

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

**-ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.**



తరంగాలు /భద్రాద్రిప్రతినిధి : పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాదం, ఏఆర్ఎస్సై అబ్బయ్య ను ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాదం ,జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్య ఆదివారంతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీతో పంచుకున్నారు.అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఎస్బి ఎస్సై శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి ??

ప్రజా స్వేచ్ఛ-ఎల్బీనగర్

- ప్రభుత్వ ఉద్యోగులు తప్ప.
- కూలీలతో పాటు అందరు అర్హులే.
- తెల్ల రేషన్ కార్డు తప్పని సరి.
-ఏడాదికి రూ 22 మాత్రమే.
-5 సం రాలు ఒకేసారి చెల్లించాలి,కేవలం 110/- రూ.. మాత్రమే.
-అవగాహన పెంచుకుందాం.
-అందరికీ చేరేలా చేయండి.

1) 18 నుండి 55 years% ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు.
2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు. 3) రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలి. 4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి.
ప్రయోజనాలుజి 5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ.1,30,000/-రులు ఇన్సూరెన్స్ 6.అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల రూ.6,00000/- 7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ,, 8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది. 9) 1 year పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ,, అన్నమాట వెంటనే మీరు,మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు,బంధువు లందరిని చేర్పించండి. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) MPDO/MRO గార్లను సంప్రదించండి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి కాంగ్రెస్ నాయకుడు రిటైర్డ్ జడ్జి

చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మంది.....కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు.తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే... మీ అందరికీ విన్నపము జోక్స్,కార్టూన్లు పంపే బదులు ఈ Msg పంపితే జనం అందరూ తెలుసుకుంటారు. మీకు ఎన్ని గ్రూప్స్ ఉన్నాయె వాటన్నిటికీ send చేయండి (or )□ Msg ని కనీసం 3 Groups కు పంపించండి.

ఎందుకంటే చాలా మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. 50 నుండి 60 సం లోపు చనిపోతున్నారు.

# స్తంబాద్రి హాస్పిటల్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన దమళ్ళ సత్యం.



ప్రజా స్వేచ్ఛ-
- /ఖమ్మం టౌన్

ఈరోజు ఖమ్మం నగరంలో అంబేద్కర్ యువజన సంఘం మరియు (టీఎస్-ఎస్ఏ )ఆధ్వర్యంలో స్తంభాద్రి హాస్పిటల్ ఓపెనింగ్ సందర్భంగా స్తంభాద్రి హాస్పిటల్ అధినేత చైర్మన్ గుమ్మడి రాఘవేంద్ర రావు దంపతులను కలిసి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యం, గొట్టేముక్కల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా ప్రజలకు సకల సౌకర్యాలతో స్తంబాద్రి హాస్పిటల్ ప్రారంభం

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టీవిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం టౌన్ వైద్యం అందించడం ఒక సామాజిక బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. ఆదివారం నెహ్రూ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంభాద్రి హాస్పిటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలసిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ముఖ్య నాయకులునగర మేయర్ పూనకొల్లు నీరజ గారు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**విద్యాలయులు లేక నష్ట పోతున్న**


# తలకొండపల్లి మండల విద్యార్థులు.



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం టౌన్ పద్మ అనిల్ ముదిరాజ్, BJYM కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ మాట్లాడుతూ. తెలంగాణలో గత 10సం,, రాలు రాష్టంలో అధికారలో ఉన్నా BRS ప్రభుత్వం తలకొండపల్లి మండల కేంద్రంలో కనీసం జూనియర్ కళాశాల భవనం నిర్మించక పోవడం విద్యార్థి కుటుంబబాలకు తీరని నష్టం.మహాత్మా జ్యోతిరావు పూలె విద్యాలయం (MJP)BC వెల్ఫెర్ తలకొండపల్లి మండల కేంద్రనకి చెందిన 4th క్లాస్ నుండి ఇంటర్ వరకు రెసిడెన్సీ విద్యాలయం కలదు, కానీ ఇక్కడి అసమర్థత పాలకుల వలన పాఠశాల, కళాశాలకు భవనం లేక మహశ్వరం అసెంబ్లీ లో నిర్వహించడం జరుగుతుంది. కావున బాలుర పాఠశాల,కళాశాల భవనం లేక దాదాపుగా 600మంది విద్యార్థులు, వారి కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుంది. MJP, BC వెల్ఫెర్ లో అడ్మిషన్ తీసుకుంటే 14th నుండి ఇంటర్ వరకు ఎలాటి ఖర్చులు లేకుండా ఉచిత భోజనం, ఉచిత పుస్తకాలు,అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయు లతో విద్యా బోధన , ప్రభుత్వం అందిస్తూ విద్యార్థులను చదివించడం జరుగుతుంది, కావున MJP BC వెల్ఫెర్ విద్యాలయం నీరుపేదా కుటుంబాలకు వరం లాంటిదిగి.తలకొండపల్లి మండల కేంద్రంలో లక్ష్మి నరసింహా స్వామి గుడి దగ్గర 225 సర్వే నంబర్ లో 100 ఎకురాలకు పైగా ప్రభుత్వ భూమి కలదు. ప్రస్తుతం 7నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో జ్యోతి రావు పూలె విద్యాలయంకు, జూనియర్ కళాశాలకు భవనలు నిర్మించచాలని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ డిమాండ్ చేయడం జరుగుతుంది.

# ప్రజా సమస్యలపై ఉక్కుపాదం

**-తనను చూస్తే సమస్య పారిపోవాల్సిందే**
**-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తశీబు దయాకర్ రెడ్డి**



ప్రజా స్వేచ్ఛ-
/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ప్రజాప్రయోజనాల లో చేయూతనివ్వడంలోతనదైన శైలిలో దూసుకుపోతున్నారు మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తంభు దయాకర్ రెడ్డి. అధికారం లో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తూ అందరి మన్ననలను అందుకుంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ దయన్నా.సమస్య ఉంటే చాలు ఫోన్ కాల్ లేదా స్వయంగా వెళ్లి ఆ పని ముగించాల్సిందే.ప్రజలంటే ప్రాణం,ప్రజల సమస్యను తన సమస్యగా భావించి అప్పటికప్పుడే పరిష్కారం చూపిస్తాడు ఈ మహారాజు.దయన్నకు ప్రజలందరుకూడా హ్యాట్స్ ఆఫ్ చెపుతున్నారు.

## హరిహరపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**వనస్థలిపురం, ప్రజా స్వేచ్ఛ-**
బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ హరిహరపురం కాలనీలో శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆస్పత్రి వారు ఉచిత కంటి పరీక్షా శిబిరానికి నిర్వహించారు. ఆదివారం జరిలపిన శిబిరంలో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలనీలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఇలాంటివి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, నేత్రాలయ డాక్టర్ శ్రీ డి సంతోష్ సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, సెక్రెటరీ జనార్ధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు శంకర్ గౌడ్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు స్వతంత్ర రెడ్డి, సంజీవరెడ్డి, డి.రాములు, బీజేపీ చేనేత మోర్చా కన్వీనర్ రఘురాం నేత, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్




**ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో 111వ మరియు మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత మొదటి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని గౌరవ శ్రీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ కార్యకర్తలతో కలిసి వీక్షించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి అంశాన్ని సూచిస్తూ నరేంద్ర మోడీ పలు అంశాలపై మాట్లాడారని భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని నరేంద్ర మోడీ గారి సంకల్పంలో మనం కూడా భాగ్యసాములు అవ్వాలని రాబోయే లోకల్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాలని ఈ మన్ కీ బాత్ ప్రోగ్రాం కి విచ్చేసినటువంటి కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంన్క పురి గణపతి జిల్లా కోశాధికారి అరుణ్ లోయ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారేపల్లి రాణి పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్ దెబ్బతి శ్రీనివాస్ చాంద్ పాషా రవికాంత్ పుల్లంగుల రవి కృష్ణ స్వా

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ పట్టణంలోని ప్రాథమిక ఆయుస్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఇంఛార్జి మంత్రి సీతక్క, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. కాగజ్నగర్ మండలం విలేజ్ నంబర్ 12లో ఆదివారం జాతీయ ఆరోగ్య మిషన్ కింద రూ. 150 లక్షల అంచనాతో నిర్మించిన ఆయుస్మాన్ ఆరోగ్య మందిరాన్ని మంత్రి ప్రారంభించారు. కలెక్టర్ వెంకటేష్ దౌత్రే, జాయింట్ కలెక్టర్లు తివారీ, వేణు, జడ్పీ ఇంఛార్జి చైర్మన్ కోనేరు కృష్ణ తదితరులున్నారు.

## ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**ఆసిఫాబాద్,ప్రజా స్వేచ్ఛ**
): జిల్లాలో ధరణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దీత్రే పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ధరణి దరఖాస్తులపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్కు కారణాలు, పరిష్కార మార్గాలను వివరించామన్నారు.

# సాంకేతిక విద్యాసంస్థలను జిల్లాలో ఏర్పాటు చెయ్యాలని మంత్రి సీతక్క వినతి పత్రం

**ఆసిఫాబాద్, ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ లో ఇంచార్జ్ మినిస్టర్, శ్రీమతి డి సీతక్క వినతి పత్రం నిరుద్యోగ జేఏసీ నాయకులు జిల్లా కన్వీనర్ పొన్న రమేష్, నాయకులు, ఎన్నం శ్రీకాంత్, ముజామిలుద్దీన్ అహ్మద్ పాల్గొనడం జరిగింది. దేశంలోనే రెండవ వెనుకబడిన జిల్లా ఐన కొంరుంభీమ్, ఆసిఫాబాద్ జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలు అయినా ఐటిఐ, పోలిటెక్నిక్, అగ్రికల్చర్ డిప్లొమా, కళాశాలలు అందుబాటులో లేని కారణంగా కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ ప్రాంతాలకు తరలి వెల్లి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు జిల్లాలో 128 హై స్కూల్స్, ఉండగా, 6450 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరువుతున్నారు గత విద్యాసంవత్సరం



(2023,2024)1200 మంది పోలిటెక్నిక్ ఎంట్రన్స్ హాజయ్యారు, ఈ విద్య సంవత్సర 2024,2025 లో దాదాపు 1500 మంది హాజరు అర్హత పరీక్షలకు కావడం జరిగింది, ఇట్టి విషయాన్నీ గౌరవ జిల్లా కలెక్టర్ (కుంరుంభీమ్ ఆసిఫాబాద్ గారికి (11/1/2024) నాడు విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది, కావున మీరు చొరవ తీసుకుని సాంకేతిక విద్య ప్రాముఖ్యతను గుర్తించి రాష్టం లో వెనుకబడ్డ కొంరుంభీమ్ ఆసిఫాబాద్ లో సాంకేతిక విద్య సంస్థలు ఐన ఐటిఐ, పోలిటెక్నిక్ అగ్రికల్చర్ డిప్లమా కళాశాలను ఏర్పాటు చెయ్యాలని మిమ్మలను విజ్ఞప్తి చేస్తున్నము. నిరుద్యోగ జేఏసీ నాయకులు జిల్లా కన్వీనర్ పొన్న రమేష్, నాయకులు, ఎన్నం శ్రీకాంత్, ముజామిలుద్దీన్ అహ్మద్

# పెండింగ్ లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలని మంత్రి సీతక్కకి వినతి

**ఆసిఫాబాద్, 30జూన్ ప్రజా స్వేచ్ఛ**
కాగజ్ నగర్ పట్టణంలో పలు అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర స్త్రీ , శిశు సంక్షేమ, పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) కి భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) CPM జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న మాట్లాడుతూ మా జిల్లాలో ప్రతి సీజన్ లో ఆకు సేకరణ ద్వారా 30వేల మంది ఉపాధి పొందుతున్నారని వీరికి కట్ట డబ్బుల తో పాటు బోనస్ కూడ వస్తుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెగ్యులర్ గా బోనస్ వచ్చింది. కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గత BRS ప్రభుత్వం బోనస్ ఇవ్వలేదని అన్నారు. అనేక



పోరాటాలు చేసినా ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడీ గా 2016నుండి 2021సంవత్సరాల మధ్య కాలంలో ఉన్న బోనస్ చెల్లించారని, దానిలో ఇంకా 6300మంది కి పెండింగ్ ఉందని దానిని వెంటనే చెల్లించాలని, అదేవిదంగా 2022,2023 సీజన్ ల బోనస్ మొత్తం చెల్లించాలని, 2023 సీజన్ కట్ట డబ్బులు ఆన్లైన్ ద్వారా చెల్లించడం ప్రతి కల్లానికి పదుల సంఖ్యలో ఇంకా కట్ట కోసినా డబ్బులు ఇంకా రాలేదు అని అన్నారు. వెంటనే స్పందించిన మంత్రి గారు ఫారెస్ట్ చీఫ్ కనజర్వేట్ (CCF) తో మాట్లాడి ,వెంటనే చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, నాయకులు అంగల శ్రీనివాస్ తదితరుల పాల్గోన్నారు .

# నూతన రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం**

**ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులు మరియు పెన్షన్ల కోసం ధరకాస్తు చేసుకొనీ ఎదురు చూస్తున్న అర్హలందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు మరియు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆత్మకూరు(ఎం) మండలంలో ముఖ్య కార్యకర్తలా సమావేశంలో మాట్లాడుతు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కొత్త రేషన్ కార్డులు మరియు పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికి ప్రభుత్వం నుండి రేషన్ కార్డు మరియు




పెన్షన్లపై స్పష్టత రాకపోవడంతో ఎదురు చూస్తున్న ధరకాస్తు దారులు ఆందోళన చెందుతున్నారాని అన్నారు. రేషన్ కార్డు లేక పోవడంతో పేద కుటుంబాలకు అందడంలేదని, రేషన్ కార్డులకు ధరకాస్తు చేసుకున్న వారిలో అరవై శాతం మంది ప్రజలు దినసరి కూలీలె ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్, పథకాలకు అర్హత కలిగిన వారు ఉన్నను, తెల్ల రేషన్ కార్డులు లేక వారిని అనర్హులుగా గుర్తిస్తున్నారని దీంతో పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తెల్ల రేషన్ కార్డు మరియు పెన్షన్లను అర్హలందరికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండాల కమిటీ సభ్యులు తుమ్మల సత్య నారాయణ రెడ్డి ,ఎరుకల పాపయ్య,సిఐటియు సలహాదరుడు సామ శ్రీనివాస్ రెడ్డి,అఖిలేష్ మరియు తదితరులు పాల్గోన్నారు.

## త్వరలో గులాబీ పార్టీ ఖాళీ ఫిరాయింపు పునాదులు కేసీఆర్‌వే

**-కాంగ్రెస్ నాయకులు,మలిదశ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు**

**వనపర్తి జూన్ 30 ప్రజా స్వేచ్ఛ**
ఉమ్మడి పాలమూరు జిల్లాలో త్వరలో( బి ఆర్ ఎస్) కారు పార్టీ ఖాళీ అవుతుందని, కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి బి ఆర్ఎస్ నేతలు ఆసక్తిగా ఉన్నారని మలిదశ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డితో మొదలైందని త్వరలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరతారని అన్నారు. పాలమూరు




జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని వారు త్వరలో కాంగ్రెస్లో చేరడం ఖాయమని అన్నారు.అసలు ఫిరాయింపులకు పునాదులు వేసింది కేసీఆర్ కాదా?' ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో కేసీఆర్ తీరు వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లుందని కేసీఆర్ కు మతి తప్పిందని అన్నారు. 2023 గెలిచిన 39 స్థానాల నుండి బి ఆర్ఎస్ బలం 32 కు పడిపోయింది అని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మంత్రుల వ్యవహారాలు, భూ కబ్జాలు కొంప ముంచాయని త్వరలో గులాబీ పార్టీ ఖాళీ అవడం ఖాయమని దేవన్న నాయుడు అన్నారు.

## బాధితుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/పర్వతగిరి**
మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ పాషా ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి గౌస్ పాషా ఇంటికి వెళ్లి పరామర్శించి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు తోపాటు మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఉప సర్పంచి రంగు జనార్ధన్, కంటెం సుధాకర్, జంగ సాంబయ్య, పోకల శంకర్, మండ రవి, పాపారావు, గడ్డం బాబు తదితరులు పరామర్శించారు.

# బిజినెస్

## అన్ని అవసరాలకు ఉపయోగపడే ఈ-స్కూటర్.. సింగిల్ చార్జ్‌పై 100కిలోమీటర్ల రేంజ్..

మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్లకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో అనేక కంపెనీలు తప్ప ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. వాటిల్లో టాప్ బ్రాండ్లు చాలానే ఉన్నాయి. అలాంటి బ్రాండ్లలో ఒకటైన ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్ మేకర్ ఈబైక్‌గో తన కొత్త మువీ 125 5జీ ఎలక్ట్రిక్ స్కూటర్ ను పరిచయం చేసింది. ఈ కొత్త ఈ-స్కూటర్ ఇప్పటికే ఈ కంపెనీ నుంచి అందుబాటులో ఉన్న 4జీ మోడల్ స్థానాన్ని భర్తీ చేయనుంది. భారతీయ వినియోగదారుల అవసరాలు, వారి కోరుకుంటున్న అంశాలను జోడించి ఈ కొత్త స్కూటర్ తీసుకువచ్చినట్లు ఈబైక్ గో కంపెనీ ప్రకటించింది. ఈ కొత్త స్కూటర్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం 100కిలోమీటర్ల రేంజ్.. కొత్త మువీ 125 5జీ ఎలక్ట్రిక్ స్కూటర్ 100కిలోమీటర్ల రేంజ్ ఇస్తుందని కంపెనీ



ప్రకటించింది. దీనిలో 5కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఇది మూడు గంటల సమయంలోనే సున్నా నుంచి 80 శాతం బ్యాటరీ చార్జ్ అవుతుంది. ఇది మార్కెట్లో ఉన్న ఇతర స్కూటర్ల చార్జింగ్ టైంతో పోల్చితే చాలా తక్కువ సమయం అని కంపెనీ పేర్కొంది.

**ఈబైక్ గో మువీ 125 5జీ ఫీచర్స్..**

ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లో స్మార్ట్ ఎల్ఈడీ డిజిటల్ డిస్ ప్లే డ్యాష్ బోర్డు ఉంటుంది. మొబైల్ యాప్ తో కనెక్ట్ చేసిన అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ కొత్త స్కూటర్ గురించి ఈబైక్ గో ఫౌండర్ అండ్ సీఈఓ డాక్టర్ ఇర్ఫాన్ ఖాన్ మాట్లడుతూ అర్బన్ మొబిలిటీలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చేందుకు నడుం బిగించామన్నారు. అందులో భాగంగానే కొత్త రవాణా సాధనాలను పరిచయం చేస్తున్నట్లు చెప్పారు. వాటిల్లో మువీ 125 5జీ ఈ-స్కూటర్ భారతీయ వినియోగదారులకు సరిగ్గా సరిపోతుందని, వారి అవసరాలకు అనుగుణంగా తయారు చేసినట్లు చెప్పారు.

## నాలుగో విలువైన బ్రాండ్‌గా ఎల్ఐసీ




**బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా 100 నివేదికలో వెల్లడి**

న్యూఢిల్లీ, జూన్ 29: ప్రభుత్వరంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ మరో ఖ్యాతిని సాధించింది. దేశీయంగా ఉన్న కార్పొరేట్ బ్రాండ్లలో అత్యంత విలువైన నాలుగో సంస్థగా అవతరించింది. కంపెనీ బ్రాండ్ విలువ 9.8 బిలియన్ డాలర్లతో ఈ స్థానం దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ ఇండియా 100-2024 విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఏఏఏ బ్రాండ్ రేటింగ్‌తో సంస్థకు 88 స్కోర్ సాధించినట్లు తెలిపింది. అలాగే టాప్-10 బలమైన దేశీయ బ్రాండ్లలో మూడో స్థానంలో నిలిచింది. బీమా బ్రాండ్ల ర్యాంకింగ్‌లో ఎల్ఐసీ తన తొలిస్థానాన్ని పదిలపరుచుకున్నది కూడా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బీమా సంస్థల విలువలో 9.8 బిలియన్ డాలర్లతో ఎల్ఐసీ తొలి స్థానంలో నిలిచింది. క్యాథీ లైఫ్ ఇన్సూరెన్స్ రెండో స్థానంలో నిలువగా, ఎన్ఆర్ఎంఏ ఇన్సూరెన్స్ ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఎల్ఐసీలో ప్రభుత్వానికి 96.50 శాతం వాటా ఉండగా, ప్రజలకు 3.50 శాతం వాటా ఉన్నది. స్టాక్ మార్కెట్లో లిట్కస్టైన సంస్థలోప్రజలకు కనీసంగా 10 శాతం వాటా ఉండాలనే నిబంధనలపై ఎల్ఐసీకి మరో మూడేండ్ల గడువు ఇచ్చింది. మే 16, 2027 నాటికి ఎల్ఐసీఐలో ప్రజల వాటా 10 శాతానికి పెంచుకోవాలని సూచించింది. మే 17, 2022లో స్టాక్ మార్కెట్లో లిట్కస్టైన విషయం తెలిసిందే. 3.5 శాతానికి సమానమైన 22.13 కోట్ల షేర్లను బహిరంగ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం విక్రయించింది.

## భారత్ మార్కెట్‌కు కోకా కోలా గుడ్‌బై.. ఈ నిర్ణయం వెనుక కారణాలేంటి..?!

ప్రముఖ శీతల పానీయాల కంపెనీ కోకాకోలా భారత్ మార్కెట్ నుంచి వైదొలగనున్నదా? అంటే అవుననే సమాధానం వస్తున్నది. భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా బాట్లింగ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్న కోకాకోలా తన బాట్లింగ్ ఇన్వెస్ట్ మెంట్స్ గ్రూప్ ను మూసేయాలని ఆదివారం నిర్ణయించింది. భారత్ లో తమ కార్యకలాపాలను తగ్గించుకోవాలని కోకాకోలా భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకోసం హిందూస్థాన్ కోకాకోలా బేవరేజెస్ లో గణనీయ స్థాయిలో మైనారిటీ వాటాను విక్రయించ తలపెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాలుగు భారత వ్యాపార సంస్థలను, వాటి యాజమాన్య కుటుంబాలను కోకాకోలా సంప్రదించినట్లు సమాచారం. దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కోసం ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వెళ్లే ముందు మైనారిటీ వాటా విక్రయించాలని కోకాకోలా భావిస్తున్నట్లు ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ఓ వార్తా కథనం ప్రచురించింది.



బాట్లింగ్ ఇన్వెస్ట్ మెంట్ గ్రూప్ మూసివేతకు కారణాలు మాత్రం కోకాకోలా వెల్లడించలేదు. కోకాకోలా ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ప్రెసిడెంట్ హెన్రిక్యూ బ్రౌన్ ఈ మేరకు సంస్థ ఉద్యోగులు, ఎగ్జిక్యూటివ్ లకు ఇంటర్నల్ నోట్ పంపిణీ చేశారు. 'జూన్ 30 నుంచి బిగ్ కార్పొరేట్ ఆఫీసు మూసేస్తున్నాం. బిగ్ హెడ్ క్వార్టర్స్‌ను మూసేస్తాం. మిగతా బాట్లింగ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌ను క్రమబద్ధీకరిస్తాం' అని హెన్రిక్యూ బ్రౌన్ పేర్కొన్నారు. భారత్, నేపాల్, శ్రీలంక కార్యకలాపాలను కోకాకోలా ఇంటర్నల్ బోర్డు పర్యవేక్షిస్తుందని ఆ నోట్ పేర్కొంది. భారత్‌లో బిగ్ పర్యవేక్షణలో నడుస్తున్న హిందూస్థాన్ కోకాకోలా బేవరేజెస్ పై నేరుగా ప్రభావం పడుతుందని భావిస్తున్నారు గత జనవరిలో హెచ్‌సీసీబీ దేశంలోని తమ కంపెనీ ఆధీనంలోని బాట్లింగ్ కార్యకలాపాలను మూడు సంస్థలకు విక్రయించింది. నార్తన్ ఇండియాలో మూన్ బేవరేజెస్, ఈస్ట్రన్ ఇండియాలో ఎస్ఎల్ఎంజీ బేవరేజెస్, ఈశాన్య భారత్ లో కంధారి గ్లోబల్ బేవరేజెస్ సంస్థలకు విక్రయించింది. తద్వారా కోకాకోలా 293 మిలియన్ డాలర్లు లాభ పడింది. దీని తర్వాత పశ్చిమ, దక్షిణ భారత రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న 16 ఫ్యాక్టరీలను మాత్రమే హెచ్‌సీసీబీ నిర్వహిస్తోంది. 2006లో కోకాకోలా తన బాట్లింగ్ ఇన్వెస్ట్ మెంట్స్ గ్రూప్ ఆధ్వర్యంలో దేశంలో బాట్లింగ్ ఆపరేషన్స్ ప్రారంభించింది.

# స్పోర్ట్స్

## ఇదే మీకు.. మాకు ఉన్న తేడా'.. ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను మళ్లీ ఏకిపారేస్తోన్న ఫ్యాన్స్

శనివారం జరిగిన టీ-20 ప్రపంచకప్‌లో ఫైనల్ లో టీమిండియా విజేతగా నిలిచింది. సుమారు 11 ఏళ్లుగా ఊరిస్తోన్న ప్రపంచకప్ ను అందుకుని చరిత్ర సృష్టించింది. ఇక తన కెప్టెన్సీలో కనీసం ఒక ఐసీసీ కప్ అయినా గెలవాలన్న రోహిత్ శర్మ కల కూడా సాకారమైంది. ఈ విజయంలో రోహిత్ శర్మ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఫైనల్ మ్యాచ్ లో విజయం తర్వాత ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ చారిత్రాత్మక విజయం తన శరీరంలో ఇమిడిపోవాలని బార్బడోస్ పిచ్ పై మట్టిని కూడా తిన్నాడు. ఇక ప్రపంచ కప్ అందుకునే క్షణంలో రోహిత్ ఆనందాన్ని చూసేందుకు రెండు కళ్లు చాలవు. ప్రపంచకప్ ట్రోఫీని గుండెలకు హత్తుకుని మరీ విజయాన్ని ఆస్వాదించాడు టీమిండియా కెప్టెన్. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. ఇదే



సమయంలో గతేడాది వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత మిచెల్ మార్ష్ ప్రవర్తించిన తీరును క్రికెట్ ఫ్యాన్స్ మళ్లీ గుర్తుకు చేసుకుంటున్నారు. ఫైనల్ లో భారత్ పై విజయం తర్వాత ఆస్ట్రేలియా క్రికెటర్లు రెచ్చిపోయారు. భారత్ పై విజయం సాధించిన అత్యుత్సాహంలో ఏకంగా ప్రపంచకప్ ట్రోఫీపై కాళ్లు పెట్టి సెలబ్రేట్ చేసుకున్నాడు మిచెల్ మార్ష్. అంతేకాదు ఆ సమయంలో చేతిలో బీరు బాటిల్ పెట్టుకుని మరీ ఫొటోలకు పోజులిచ్చాడు. మిచెల్ మార్ష్ ప్రవర్తన టీమిండియా అభిమానులను బాగా కలచివేసింది. దీంతో అతనిపై ఫైరయ్యారు. సోషల్ మీడియా వేదికగా ఏకి పారేశారు. మళ్లీ ఇప్పుడు ఆ క్షణాలను గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ప్రపంచకప్ ట్రోఫీ అందుకున్న తర్వాత రోహత్ శర్మ తన తీరుతో అందరి మనసులు గెల్చుకున్నాడని క్రికెట్ ఫ్యాన్స్ టీమిండియా కెప్టెన్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.


## ప్రపంచకప్ గెలిచిన తర్వాత పిచ్‌పై మట్టిని తిన్న రోహిత్ శర్మ.. ఎందుకో తెలుసా?

టీమిండియా అతిపెద్ద కల నెరవేరింది. 2013 నుంచి భారత జట్టుకు అందని ద్రాక్షలా మారిన ఐసీసీ ట్రోఫీ ఇప్పుడు టీ20 ప్రపంచకప్ రూపంలో మళ్లీ వచ్చింది. ముఖ్యంగా కెప్టెన్ గా కనీసం ఒక్క ఐసీసీ ట్రోఫీనైనా సాధించాలని కలలు కన్న రోహిత్ శర్మ ఎట్టకేలకు ప్రపంచకప్ కిరీటాన్ని కైవసం చేసుకున్నాడు. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై టీమిండియా 7 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ అద్భుతమైన విజయం తర్వాత భావోద్వేగానికి గురైన రోహిత్ శర్మ కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఈ కన్నీళ్లతో తన చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకున్న అతను కెన్సింగ్టన్ ఓవల్ మైదానంలోని పిచ్ పై తన మమకారాన్ని చాటుకున్నాడు. ఇందులో భాగంగా పిచ్‌పై ఇసుకను తిన్నాడు రోహిత్. రెండు



సార్లు చాలా తక్కువ మోతాదులో చేతితో మట్టి తీసి నోట్లో వేసుకున్నాడు. తోటి ఆటగాళ్లు, ఇతర సిబ్బంది సంతోషంతో ఈలలు, కేకలు వేస్తున్న వేళ రోహిత్ ఈ విధంగా వినూత్నంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ చారిత్రక విజయం ఎప్పటికీ గుర్తిండిపోవాలని, తన శరీరంలో ఇమిడిపోవాలని రోహిత్ ఇలా చేసి ఉంటాడని నెటిజన్లు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఐసీసీ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ విజయం తర్వాత విలేకరుల సమావేశంలో పాల్గొన్న రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. 'టీ20 ఫార్మాట్‌తో కెరీర్ ప్రారంభించాను. ఇప్పుడు ఈ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పే సమయం వచ్చింది' అంటూ ఎమోషనల్ గా మాట్లాడాడు. ఈ విజయంతో టీమిండియాకు ప్రపంచకప్‌ను అందించిన మూడో కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. కపిల్ దేవ్ తొలిసారిగా 1983లో ఈ ఫీట్ సాధించగా, మహేంద్ర సింగ్ ధోనీ కెప్టెన్సీలో భారత్ 2007, 2011లో ప్రపంచకప్ గెలిచింది. ఇప్పుడు, 2024లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకోవడం ద్వారా, ఈ ఘనత సాధించిన మూడో కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు.

## విజేతగా వీడ్కోలు.. టీ20ల్లో ముగిసిన జడ్డూ శకం



యావత్ దేశమంతా పొట్టి ప్రపంచ కప్ గెలుపు సంబురాల్లో ఉండగా భారత సీనియర్ క్రికెటర్లు వీడ్కోలు బాట పడుతున్నారు. టీ20 వరల్డ్ కప్ విజయోత్సాహంలోనే విరాట్ కోహ్లీ ( Virat Kohli ), కెప్టెన్ రోహిత్ శర్మ లు పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించేశారు. వరల్డ్ కప్ అందుకొని ఒక్క రోజు గడిచిందో లేదో మేటి ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా Ravindra Jadeja ) సైతం టీ20లకు బై బై చెప్పేశాడు. టీమిండియా చిరస్మరణీయ విజయాల్లో కీలక పాత్ర పోషించిన జడేజా.. రెండు టీ20 వరల్డ్ కప్‌లు గెలిచిన జట్టులో సభ్యుడు. గుండెనిండా కృతజ్ఞతా భావంతో నేను టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతున్నా. ఎంతో గర్వంగా కెరీర్‌ను ముగిస్తున్నా. దేశానికి ఆడిన ప్రతిసారి నా అత్యుత్తమ ప్రతిభ కనబరిచాను. ఇక మిగతా ఫార్మాట్లలోనూ అదే తరహాలో ఆడుతా. పొట్టి ప్రపంచ కప్ గెలవాలనే కల నిజమైంది. ఇది నా టీ20 కెరీర్‌లో గొప్ప ఘట్టం. ఇన్ని రోజులు నాకు మద్ధతుగా ఉన్న అభిమానులందరికీ ధన్యవాదాలు' అని జడేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాసుకొచ్చాడు.

**2009లో అరంగేట్రం**

స్పిన్ ఆల్‌రౌండర్ అయిన జడేజా 2009లో టీ20ల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకూ 74 మ్యాచ్‌లు ఆడిన జడ్డూ 515 రన్స్ కొట్టాడు. బంతితోనూ చెలరేగిన ఈ ఆల్‌రౌండర్ 54 వికెట్లు పడగొట్టాడు. 2022లో జడేజా టీ20ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఆ ఏడాది ఇంగ్లండ్‌పై 29 బంతుల్లోనే 46 రన్స్ చేశాడు. ఇక బౌలింగ్‌లో ఐర్లాండ్‌పై 3/15తో ఉత్తమ గణాంకాలు నమోదు చేశాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492